# అంతర్యం

మురళీకృష్ణ రచన.





Presented by
Ghandikota Brahmaji Rao and
Srimathi Sitarama

ఈ కథ 'రంగనాయకి'ని గురించినదే అయినా. ముందు నా ఎలక్షన్ డ్యూటీని గూర్చి ప్రస్తావించడం కథకు ఎంతయినా అవసరం.

గతమధ్యంతర ఎన్నికల్లో ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా జగ్గయ్యపేట సమీపంలోని ఓ చిన్న కుగ్రామంలో డ్యూటీకి వెళ్ళవలసివచ్చింది. ఏకారణం చెప్పినా తప్పించుకునేందుకు వీలులేనిది కావడం వల్ల ఏ మారుమూలవేసినా, ఏ కుగ్రామానికి పోవలసి వచ్చినా తప్పేది కాదు. కొన్ని గ్రామాల్లో ఊరిపెద్దలు భోజన సదుపాయాలు సరిగాచూడరనీ, వాళ్ళు చూడక పోయినా మనమే ఏర్పాట్లుచూసుకుందామంటే అక్కడఅలాంటి వసతులు వుండవనీ-ఎలక్షన్ క్లాసుల్లో మిత్రులు చెప్పడం వలన వెళ్ళేముందు పళ్ళు, బ్రెడ్, బటర్, జామ్, బిస్కట్స్ - ఇత్యాదివి ప్యాక్ చేయించి పెట్టుకున్నాను.

కానీ జగ్గయ్యపేటలో పోలింగ్ సామాగ్రి తీసుకుని, సరిచూసుకుని వెళ్ళే హడావుడిలో నా ప్యాకెట్ అక్కడే మర్చిపోయాను. సాయంత్రం దాదాపు అయిదు గంటలప్రాంతంలో నన్నూ, సామాగ్రినీ మా ఎ పి. ఓను పోలింగ్‌స్టేషన్‌ముందు దింపిలారీ వెళ్ళిపోయింది మిగతావాళ్ళను తీసుకుని. అప్పుడుగాని చూచుకోలేదు నేనుప్యాకెట్ మర్చిపోయిన విషయం. పోలింగ్ ఆఫీసరుగా వేసిన వారిద్దరు వచ్చారుతప్ప వూరిపెద్దలెవరూ కన్పించలేదు. ఎలిమెంటరీ స్కూల్ అనబడే ఓ చిన్నసైజుపాకలో పోలింగ్‌బూత్ ఏర్పాట్లు చూసుకుని, సామాగ్రి సర్దుకున్నాను.

దాదాపు ఎనిమిది ప్రాంతంలో బాగా ఆకలేసింది. మా ఎ. పి. ఓ ఆరాత్రిఏదో ఇష్టదైవం కోసం ఉపవాసమున్నాడు. వస్తువులన్నీ జాగ్రత్తగాచూస్తుండమని చెప్పి, వీధిలోకి వచ్చాను.

అరటిపళ్ళుకాక మరేదైనా తినుబండారాలు అమ్మే చిన్నకొట్టులాంటిదేమీ లేదా బాబూ ఈవూళ్ళో? అనివీధిన వెడుతున్న ఓ చిన్నకుర్రాడినడిగాను.

"ఈ ప్రక్క రోడ్డుమీద పదిబారలు వెళ్ళి కుడివైపు తిరిగి కొంచెం దూరం నడిచి ఎడమవైపు సందులోకి తిరిగితే, ఎదురుగా దీపస్తంభం దగ్గర చిన్నపాక వుంటుంది. అక్కడ అడగండి" అని చెప్పి పుణ్యం కట్టుకున్నాడా కుర్రాడు.

కుడి ఎడమ మలుపులన్నీతిరిగి చివరకు ఆ ఇల్లు చేరుకున్నాను. అదృష్టవశాత్తూ అరటిపళ్ళు దొరికాయి. ఓ డజను పళ్ళు, సిగరెట్ ప్యాకెట్ కొని బయలుదేరబోయాను.

ఇంతలో ఎదురింట్లో నుండి ఏదో పెద్ద కలకలం వినబడింది. ఓ చిన్న పెంకుటిల్లు అది. పెద్ద పెద్దగా అరుస్తున్న పురుష కంఠం, అప్పుడప్పుడూ దెబ్బలు కొడుతున్న చప్పుడు. స్త్రీమూల్గుడూ దీనస్వరంతో ఏదో చెప్తున్న మాట విన్పించాయి. అది నాకేమాత్రం సంబంధించినది కాకిపోయినా, మానవ సహజమైన ఉత్కంఠ-లేదా-బలహీనత కొద్దీ ఆగిపోయాను అక్కడే కొంతసేపు.

మరి కొంతసేపట్లో ఆ ఇంటి తలుపు

తీసుకుని దురుసుగా ఓ వ్యక్తి వీధిలోకి వచ్చాడు. సుమారు ముప్పైయేళ్ళ వయసులో, కండలు తిరిగిన బలిష్టమైన శరీరం కలవ్యక్తి— అక్కడక్కడా నల్లటి డాగులున్న కాకీప్యాంటు—లోపల బనీను కన్పించేటటుగా రెండు మూడు బొత్తాములు వదిలేసిన ఎర్రటి గళ్ళ లాకు— భుజంమీద టర్కీ టవలు—ముఖం మీదకు పడుతోన్న వంకీల జుత్తు—చేతిలో చిన్న హ్యాండ్ బాగ్—

నన్ను దాటుకుని వెళ్ళిపోతున్న అతడిని వీధిదీపం వెలుగులో నిశితంగాచూచి గుర్తుపట్టగలిగిన నేను ఆశ్చర్యపోయాను ....అతడు వరదరాజులు! వరదరాజుల్ని గుర్తించగానే, ఆ ఇంటిలోపలి 'స్త్రీ'ని గూర్చిన వూహ నా మదిలో వెంటనే మెదిలింది. 'ఆవిడ' ఎవరో వూహించుకోగానే మరింతగా విస్తుబోయాను.

ఎదురింట్లోని స్త్రీ ఓ సారి వెలుపలికి వస్తుందేమోనని చూశాను కొద్దిసేపు, నా వూహ నిజమో కాదో నిర్ధారించుకోవడానికి!

నా ఆశ ఫలించింది.

తలుపు తీసుకుని, వరండాలోకి వచ్చి, వరదరాజులు వెళ్ళిపోయినవేపు చూస్తూ నిలబడింది. వరండాలో తగిలివున్న లాంతరు ప్రక్కగా నిలబడిన ఆ విచ రూపం స్పష్టంగా కన్పించింది.... పసిడి రంగు కలిసిన తెల్లటిఛాయతో మెరిసిపోతున్న శరీరం— పాతికేళ్ళ వయసు— వయసుకు తగిన అవయవ పొందిక— మంచి పొడవు— పొడవుకు తగినలావు— వెడల్పాటి నుదురు మధ్యగా "భానుమతి మార్కు" ఎర్రటి తిలకం— ఎదుటివారిని ఇట్టే ఆకర్షించుకోగలిగిన విశాలమైన కళ్ళు —కొసదేరిన ముక్కు— చివరగా ఒంటిరాయిముక్కెర— దొండపండులాంటి పెదాలు— శంఖంలాంటి మెడ చుట్టూ బిగుతుగా నల్లపూసల దండ — ఎత్తైన పిరుదుల వరకు వేలాడే నల్లటి కుచ్చుల జడ—వయసునూ కోరికలనూ దాచలేక ఉబికివస్తున్న వక్షోవర్తులం. కాళ్ళచివర తెల్లటి వెండిపట్టాలు—కాలివేళ్ళకు 'ఘల్లు ఘల్లు' మనే గజ్జెల మట్టెలు — ఆవిడ రం....గ....నా....య....కి!

నా వూహ నిజమైంది. మరోసారి చూశాను. సందేహం లేదు. ఆవిడ 'రంగనాయకి'....అప్పలాచార్యులుగారి ముద్దు భార్య!

కాటుక కళ్ళలో నుండి సున్నటి చెక్కిళ్ళమీద జారిపడుతున్న కన్నీళ్ళు తుడుచుకొని, ఓసారి గట్టిగా నిట్టూర్చి వెళ్ళిపోయింది. మరు నిముషంలో తలుపు గడియ వేసినట్లు శబ్దం విన్పించింది. చీకట్లో నించున్న నన్ను గుర్తించినట్లు లేదు. ఇంట్లోకి వెళ్ళి రంగనాయకిని పలుకరిద్దామా? అనిపించింది. కాని సమంజసంగా వుండదేమో ననిపించి వెనక్కు తిరిగాను....

....ఆ రాత్రి ఎంతకూ నిద్రపట్టలేదు. నా ఆలోచనలన్నీ రంగనాయకి చుట్టూ తిరగసాగాయి.....

• • •


.... నేను నెల్లూరులో పనిచేస్తున్న

ప్పుడు, మేముంటున్న ఇంటికి ప్రక్క పోర్షనులోవుండేవాడు 'అప్పలాచార్యులు' అని ఓ సనాతన వైష్ణవుడు. ఆయనను చూడగానే 'ఫలానా' అని గుర్తించ గలిగేలా వుండేవాడు. సుమారు నలభైసంవత్సరాల వయసు వుండేది. మనిషి చాలా పీలగా, పొట్టిగా వుండేవాడు. ఖద్దరు ధోవతి భుజంమీద ఓ అంగ వస్త్రం — నుదుట తీర్చిదిద్దిన తిరుచూర్ణం— కాళ్ళకు ఆకుజోడు—ఎండకూ, వానకూ సర్వకాల సర్వావస్థలలోనూ ఎడమ మోచేతికి వ్రేలాడే పాతగొడుగు—

ఆయన విద్యాశాఖఆఫీసులో యు. డి. సి.గా వుద్యోగం చేస్తూండేవాడు.అప్పలాచార్యులు రంగనాయకిని ఎలా చూచుకుంటాడో ఆవీధిలోని వాళ్ళందరికీ బాగా తెలిసిన విషయం. ఉదయం నిద్రలేచింది మొదలు రాత్రి నిదురబోయేవరకూ కేవలం బయటపనులేగాక ఇంట్లో పనులు సైతం అప్పలాచార్యులు కడు సంతోషంతో చేసేవాడు. ఏ చిన్నపని చేసినా రంగనాయకి సుకుమార శరీరం కందిపోతుందేమోనని కాబోలు—వీధిచివరి పంపు నుండి మడిబట్టలతో నీళ్ళుతెచ్చే పని మొదలు ప్రతిపనిలోనూభార్యకుసహాయం చేసేవాడు. ఏ క్రొత్త సినిమా వచ్చినా మొదటిరోజుసాయంత్రం మొదటిఆటకు అప్పలాచార్యులు ఎంతఖరీదయిన టిక్కెట్టయినా ఆఖరుకు బ్లాక్‌లోఐనా సరేకాని రంగనాయకిని తీసుకువెళ్ళేవాడు. చూచే వాళ్ళకు వాళ్ళిద్దరి ఈడూ-జోడూ ఆప్యాయతాకొంచెం వింతగానే తోచేది. ఒక్కమాటలో చెప్పాలంటే అప్పలాచార్యులు రంగనాయకిని పువ్వుల్లోపెట్టి పూజించే వాడని—అది కాకపోతే — భక్తుడు దేవిని ఆరాధించినట్లు చూచేవాడని చెప్పాలి. అంతే!

ఆలా వుండగా, మా ఇంటిఎదురుగా 'వరదరాజులు' అనిఓలారీ డ్రైవర్ అద్దెకు చేరాడు. ఇల్లు తీసుకున్నపుడు కొన్నాళ్ళపాటు ఎవరోఇద్దరు ఆడవాళ్ళు అతనితో బాటు ఆ ఇంట్లో వుండేవాళ్ళు. కానీ ఆ తర్వాత కన్పించలేదు. వరదరాజులు ఒక్కడే వుండేవాడు. అదికూడా ఓరోజు వుంటే, వారంరోజులు ఇల్లు తాళంవేసి వుండేది. ఒక్కోమారు ఇంట్లోఎవరోఆడ వాళ్ళు కన్పించేవారు. ఐతేఓసారి కన్పించినవాళ్ళు మరోరోజు వుండేవారు కాదు.

అప్పలాచార్యుల యింటి వైపు యథాలాపంగా చూచినపుడు ఒకటిరెండు పర్యాయాలు—వీధిగుమ్మంలో నిలబడ్డ రంగనాయకి ఎదురింటి డాబామీద తిరుగుతోన్న వరదరాజులువేపు కొనకంటి చూపులు ప్రసరించడం నేను గమనించకపోలేదు. కానీరంగనాయకి అంతసాహసం చేస్తుందనుకోలేదు. నేనేకాదు అప్పలాచార్యులు కూడా అటుతర్వాత మూణ్ణెల్లయాక ఓ రోజు వుదయంవరకూ వూహించివుండడు ఒక్కసారిగా వీధిలో వాళ్ళందరితో సహా విస్తుబోయాము—ఓశుభోదయాన రంగనాయకి అంతర్ధానమయేసరికి! ఎవరైనా ఓ ఆడమనిషి కన్పించకపోతే మరే పురుషపుంగవుడుకూడా వూళ్ళోకన్పించడంలేదా అని నాలుగుకళ్ళు చేసుకుని వెదకడం లోకానికిఅలవాటు! విచారించగాఎదురింటి వరదరాజులు ఆ ముందురోజు సాయం




త్రమే ఇల్లుఖాళీచేసి వెళ్ళిపోయినట్లు తెలిసింది. అప్పలాచార్యులు నడివీధిలో భోరుమన్నాడు. మగడు చనిపోయిన ఆడదికూడా అలా ఏడుస్తుందో లేదో కానీ భార్య లేచిపోయినందుకు అప్పలాచార్యులు మాత్రం కుప్పలా కూలిపోయాడు. వరదరాజులు ఖాళీచేసిపోయిన ఇంటి వైపుచూచి దుమ్మెత్తిపోశాడు. నలుగురూ లోకరీతిగా అతడిని ఓదార్చి, నొసలుతో వెక్కిరించిపోయారు. 'ఏంకారణం లేకపోతే పువ్వుల్లో పెట్టి పూజిస్తున్న భర్తనివదిలేసి లేచిపోతుంది?' అన్నవాళ్ళుకూడా లేకపోలేదు.

ఆ మాటవిన్నప్పుడు నేనుకూడా ఆశ్చర్యపోయినమాట నిజం. అంతగా ఆరాధించే భర్తని, కుటుంబగౌరవాన్ని మర్యాదని కాలదన్ని పరాయివాడివెంబడి శాశ్వతంగా పారిపోవడానికి రంగనాయకిని ప్రోత్సహించిన విషయమేమిటా అని? అందులోగల అంతర్యమేమిటో బోధపడలేదు. రంగనాయకి - అప్పలాచార్యుల మధ్యవయసులో తేడాకాస్త హెచ్చుగానే వుండవచ్చు. ఆవిడముందు అతడు అందగాడుగా, తగినజోడుగా వుండకపోవచ్చు? కానీ లోకంలో ఎంతమంది అలాలేరు. అందరూ లేచిపోతున్నారా? మరి రంగనాయకి? నాకు జవాబు తోచలేదు. కొన్నాళ్ళ

తర్వాత ఆ విషయం మరుగున పడి పోయింది...

* * *

ఇన్నాళ్ళ తర్వాత, ఆకస్మికంగా ఈ మారుమూల కుగ్రామంలో రంగనాయకి కన్పించడం ఆశ్చర్యంగానే తోచింది. ఎక్కడినెల్లూరు? ఎక్కడి జగ్గయ్యపేట? ఇంతలో నా ఆలోచన ఇంతకిత్రితం నేనుచూచిన సంఘటనమీదకు మళ్ళింది. తనకోసం పండంటి సంసారాన్ని కూల దోసుకుని వచ్చిన రంగనాయకిని అలా చూసాదేమిటి వరదరాజులు? ఇలాంటి జీవితం గడపడానికేనా అన్నిటినీ కాల నుకుని ఆవిడ అంత సాహసం చేసింది? ....ఐతే, ఆవిడ కష్టపడుతోందే తప్ప సుఖపడడం లేదన్నమాట ? .... అన్న ప్రశ్నా పరంపర నా మెదడుకు విశ్రాంతి నివ్వలేదు. ఆ క్షణంలో రంగనాయకి మీద ఎంతో సానుభూతి కలిగింది. ఇప్పు డే కాదు— ఆవిడ లేచిపోయినపుడు కూడా నలుగురిలానేను నీచంగావిమర్శించలేదు.

రంగనాయకిని పలుకరించి వుంటేనే బాగుండేదేమోననిపించింది. బహు శా నేను కన్పించగానే, నాతోగల పరిచ యాన్ని: ఆత్మీయతను పురస్కరించుకుని తన బాధను కళ్ళనీళ్ళు పెట్టుకుని వెళ్ళ బోసుకుంటుంది కాబోలు: "జీవితంలో పెద్ద పొరబాటు చేశాను. అడుగులకు మడుగులొత్తే భర్తను వదిలివచ్చినందుకు ఇప్పుడు ఎంతో విచారిస్తున్నాను." అని చెప్తుందేమో? .... నిజమే ! .... 'రేపు సాయంత్రం తిరిగి వెళ్ళేలోగా ఎలాగైనా ఒకసారి రంగనాయకిని చూస్తేబాగుణ్ణు!' అనుకుంటూ ఆలోచిస్తుండగానే నిద్ర పట్టింది.

....తెల్లవారిదిం. ఉదయం ఎనిమిది గంటలనుంచీ సాయంత్రం అయిదింటి వరకూ పోలింగ్....చాలా చిన్న పల్లె టూరు కావడంమూలాన ఓటింగ్ కూడా పల్చగా వుంది. పెద్దగా పార్టీలు – విబే ధాలు లేవు – గొడవలు లేవు.!

తాదాపుఆరుగంటలయ్యేసరికి బ్యాలట్ పెట్టెలు సీల్ చేయడం— మిగిలినపేపర్లు సరిచేసుకోవడం, ఫారమ్స్ అన్నీ పూర్తి చేయడం—ఇత్యాది కార్యక్రమం అంతా అయిపోయింది. రాత్రి ఎనిమిది అయి తేనేకానీ మా లారీ రాదని తెలిసింది.

రంగనాయకిని ఓ సారి పలుకరించి రావడానికి ఇదే వీలుగా తోచింది. మా సరంజామానంతా ఎ.పి.ఓ.కు అప్పగించి కాస్త జాగ్రత్తగా చూడమని, పోలింగ్ ఆఫీసర్లను, పోలీసు కానిస్టేబుల్స్‌ను కావలావుంచి, ఇప్పుడే వస్తానని వీధిలోకి వచ్చాను.

క్రితంరాత్రి చూచిన గుర్తుప్రకారం రంగనాయకిఇల్లుచేరి తలుపు తట్టాను. లోనుండి వచ్చి తలుపు తీయగానే, నన్నుచూచి తెల్లబోయింది రంగనాయకి. మరుక్షణంలోసర్దుకొని: "రండిమాస్టారు కూర్చోండి!" అని మంచం వాల్చింది. రంగనాయకిని పరిశీలనగా చూశాను! చూశాక, విస్తుబోవడం నావంతయింది. ఎందుకంటే, క్రితంరాత్రి నేను పడుకో బోయేప్పుడు వూహించినదానికీ– ఇప్పుడు కన్పట్టినదానికీ సామ్యం లేదుకనుక ! రాత్రి జరిగిన సంఘటన తాలూకూ

ఛాయలు, విషాదపునీడలు ఆవిడముఖంలో కన్పించలేదు. తెల్లటి చీర కట్టుకుని. నిండుగా ముస్తాబు చేసుకుని కడిగిన ముత్యంలా మెరిసిపోతుంది. చిరునవ్వు చిందిస్తున్న ముఖం ఎంతో కాంతివం తంగా కన్పిస్తోంది. జీవితంలో చాలా సుఖంగానూ, హుషారుగానూ రోజులు గడుపుతున్న మనిషిలా తోచింది. పైగా అప్పలాచార్యులగారింట్లో వుండిన రంగ నాయకికీ ఈవిడకూ పోలిక చిక్కలేదు.

నేనా వూరికి ఎందుకు రావలసివచ్చిందీ, ఎప్పుడు వచ్చిందీ- వగైరా మాటలన్నీ అయ్యాక, మెల్లిగాఅడిగాను.

"బాగున్నావా రంగనాయకీ?" ఇంత కంటే మరేమడగాలో తోచలేదు.

"ఎలా కన్పిస్తున్నాను మాస్టారూ! బాగున్నట్లే కదూ?" తిరిగి నన్నే ప్రశ్నించింది.

"ఆఁ!...."

"మీరు నెల్లూరునుండి విజయవాడకు బదిలీ అయి ఎంతకాలమైంది?"

"ఇటీవలే! దాదాపు మూడునెలలయి వుండవచ్చు."

"అందరూ బాగున్నారా అక్కడ?"

"అందరూ అంటే....?" అప్పలాచార్యులగారిని గురించి ప్రశ్నిస్తుందేమో ననుకున్నాను.

"..............సన్నగా నవ్వి, మౌనంగా వూరుకుంది.

ఒకరోజు భార్య భర్తతో అంది. "ఇంటిలో ఎక్కడ చూసినా చీమలేనండి మీరేం పట్టించుకోరే"

భర్త నవ్వి "దానికి కూడా నన్ను అడగాలా నిన్న నీవు చేసిన కాఫీ వాటిమీద చల్లు" అన్నాడు.

—మాష్టార్జీ

రంగనాయకి ఇలా ఎందుకుచేసిందా? అని రెండు సంవత్సరాలనుంచి నాలో దాగిన 'సమాధానం తోచని ప్రశ్నలను ఆవిడనే అడుగుదామనిపించింది.

"నేనో విషయం అడగనా రంగ నాయకీ?" అన్నాను.

"మీరడగబోయేదేమిటో నాకుతెలుసు మాస్టారూ!...."

"ఏం చెప్తుందోనని ఆసక్తిగా ఆవిడ ముఖంలోకి చూశాను."

దేవతలా ఆరాధించేభర్తనూపండంటి కాపురాన్నీ కాదని, పరాయి మగవాడితో ఇలా పారిపోయివచ్చిన సంగతేగా మీరు అడగబోయేది? నాకుతెలుసు మాస్టారూ! ఈ ప్రశ్నకు ఎప్పుడైనా ఏ ఒక్కరికైనా సమాధానం చెప్పవలసి వస్తుందని నాకు తెలుసు. అర్థంచేసుకోగలిగిన మీరుఅడిగి నపుడు తప్పకుండా జవాబు చెప్పాలి.... ఆయన' నన్నుపువ్వుల్లోపెట్టి పూజించిన

"మాట నిజమే! నేనుకాదనను. కాని నాలోనూ ఎన్నోవిధాలైన ఆశలు, కోరికలు వుంటాయి. 'స్త్రీ'కి కేవలం ఆరాధన మాత్రమేకాదు కావలసింది. ప్రేమపేరుతోనూ, ఆరాధన పేరుతోను శారీరకంగా తనను లొంగదీసుకుని శాసించేమగవాడినే కోరుకుంటుంది స్త్రీ అంతర్యం! రచయితలైన మీరు ఈ విషయం గ్రహించలేకపోయారా మాస్టారూ?"

"........"నేనేమీ జవాబుచెప్పలేదు. రంగనాయకి చెప్పినదాన్ని గూర్చి ఆలోచించసాగాను.

"కూర్చోండి.... ఇప్పుడేవస్తాను"అని లోపలికివెళ్ళి, కాఫీ తెచ్చియిచ్చింది.

కాఫీత్రాగాక, వెడతానంటూ లేచాను.

"మంచిది మేస్టారూ!.... ఇందాకనేను చెప్పినమాటల్లోని అర్ధాన్ని మీరుగ్రహించగలరు"

"నిజంరంగనాయకీ! మనసుకునచ్చిన సుఖంకోసం నీకుకావలసిన మార్గం వెదుక్కున్న నిన్ను తప్పుపట్టను. కొందరిలాగా మనసుకోరిన సుఖాన్నిసంతోషాన్ని పొందగలిగేమార్గం చూచుకునే ధైర్యంలేక—లభించిన దానితో తృప్తి పడలేక— ఆత్మవంచన చేసుకుంటూ బ్రతికేకన్నా ఇదేనయం. జీవితంలో ఏదోఒకరకమైన తృప్తిఅయినా లభిస్తుంది" అంటూ వీధి వరండాలోకి వచ్చాను.

"ఒక్క మాట!.... మీరెప్పుడైనా నెల్లూరుకివెడితే నేనిక్కడ కన్పించినట్లు మాటసగంలో ఆపింది"

కాని ఆవిడభావం నా కర్ధమయింది

"ఆచార్యుల వారికి తెలియజేయను రంగనాయకీ! నీకా అనుమానం అక్కర్లేదు....మరినేను వెళ్ళొస్తాను"

"మంచిది.... మీ వసుంధరనడిగానని చెప్పండి" అనివరండామెట్లవరకు వచ్చి నాకువీడ్కోలు చెప్పింది.

గబగబా అడుగులువేస్తూ, ఎలిమెంటరీస్కూల్ వదకువచ్చాను. ఆ తర్వాత ఓ గంటకులారీవచ్చి మమ్మల్ని బ్యాలట్ పెట్టెలను తీసుకుని జగ్గయ్యపేటకు వచ్చింది. ఆ మరువుదయమే విజయవాడకు తిరిగి వచ్చేశాను.

ఈ నంఘటన జరిగి చాలారోజులు గడిచినా అప్పుడప్పుడూ రంగనాయకి ఇంకా నా స్మృతిపథంలో మెదులుతూనే వుంది.

---

పాలు లెక్కచూసేందుకు పాలు పాయింట్ పెన్ ఇచ్చారు. మరి మజ్జిగ లెక్క చూసేందుకు మజ్జిగ పాయింట్ పెన్ ఎక్కడుంది?

—టి. దినకరన్.